

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

మంగళవారం 9 డిసెంబర్ 2025 6 పేజీలు







# ఎలాగైనా గెలిచి తీరాల్సిందే...!



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్ది వారితో పాటు రెండు, మూడవ విడత ఎన్నికలు జరిగే అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతుంది. ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం వారి ఇండ్ల వద్దకే కాకుండా గ్రామాల్లో వివిధ కుల వృత్తులు చేసుకునే వారి వద్దకు సర్పంచ్ అభ్యర్థులు నేరుగా వెళ్లి ఓట్ల కోసం ప్రాధేయపడుతున్నారు. కుల సంఘాలకు గుట్టు చప్పుడు కాకుండా దావత్ లు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరో వైపు బరిలో ఉన్న అభ్యర్థులను సైతం ప్రచారం చేయకుండా తమకు మద్దతు తెలపాలని, అందుకోసం ఎం కావాలో అడగండని మధ్యవర్థుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తున్నారు. 2లో

- పలు గ్రామాల్లో కుల సంఘాలకు దావత్‌లు
- యూత్‌ను ఆకట్టుకునేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు
- బరిలో ఉన్న ప్రత్యర్థులకు బుజ్జగింపులు
- ఏకగ్రీవాల కోసం ముమ్మర ప్రయత్నాలు
- సర్పంచ్ పదవి దక్కించుకోవడం కోసం తలమునకలైన ఆశావహులు

### ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు
## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి



**- జిల్లా ఎన్నికల అధికారి టి వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నం అయి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఎంపీడీఓ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశ గ్రామ పంచాయతీ (మిగతా 2లో)

## రెండేళ్లలో 130 కోట్ల భారీ నిధులు...
### - అభివృద్ధిలో రాజీ లేదు వచ్చిన ప్రతి పైసా నియోజకవర్గానికే...
**- ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అర్బన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ. 130 కోట్ల నిధులు తీసుకు రావడంలో తాను విజయం సాధించానని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ వెల్లడించారు. ముఖ్యంగా(మిగతా 2లో)

### ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ విధులను
## సమర్థవంతంగా నిర్వహించాలి
**- శిక్షణా తరగతుల్లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి / దోమకొండ**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక రెండవ సాధారణ ఎన్నికలు - 2025 నిమిత్తం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో, న్యాయం, పారదర్శకత, శాంతి భద్రత లతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రిసైడింగ్ అధికారులు మొత్తం పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, ఎటు వంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని,ఓటర్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్వహణ, శాంతి భద్రత చర్యలు సమర్థవంతంగా అమలు అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అధికారి ఖచ్చితంగా పాటించాలని (మిగతా 2లో)



# ఎలాగైనా గెలిచి తీరాల్సిందే.....!




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** జిల్లాలో మొదటి విడత ఎన్నికలు ఈ నెల 11 న నిర్వహించడం కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మొదటి విడత ఎన్నికలు జరిగే మండలాల్లోని పలు గ్రామాల్లో ఏకగ్రీవాల కోసం గ్రామ అభివృద్ధి కమిటీలు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కొన్ని గ్రామాల్లో ఉప సర్పంచ్ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఇక రెండవ విడత ఎన్నికలు ఈ నెల 14 న జరుగనున్నాయి.మూడవ విడత ఎన్నికలు ఈ నెల 17 న ఎన్నికలు జరుగనుండగా ఈ నెల 6 వరకు నామినేషన్‌ల స్వీకరణ కొనసాగుతుంది. రెండు, మూడు విడతల్లో ఎన్నికలు జరుగనున్న మండలాల్లో విత్ డ్రాలకు అవకాశం ఉండటంతో ఏకగ్రీవాల కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో సర్పంచ్ అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఓటర్లు ఎవరికి తమ మద్దతు ప్రకటిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు నిర్వహించనున్న బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా, రెండవ దశలో ఎన్నికలు జరుగనున్న ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి మాక్లూర్ మోపాల్ నిజామాబాద్ సిరికొండ జక్రాన్పల్లి మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఈ నెల 10 నుండి 12వ తేదీ లోపు సంబంధిత మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మూడవ దశ ఎన్నికలు జరగనున్న ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాలలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులు తమకు విధులు కేటాయించిన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు.

## రెండేళ్లలో 130 కోట్ల భారీ నిధులు...

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు.

**- అభివృద్ధి పనులకు నిధుల వివరాలు...**

నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ముఖ్యమంత్రికి నిరంతరం లేఖలు రాయడం, అసెంబ్లీలో డిమాండ్ చేయడం ద్వారా నిధులను సాధించినట్లు ఎమ్మెల్యే వివరించారు. TUFIDIC ద్వారా ప్రతి డివిజన్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు తీసుకురావడం జరిగింది. నిజామాబాద్ నగర అభివృద్ధి కొరకు ప్రభుత్వనికి 100 కోట్ల ఎస్టిమేషన్ వేసి ఇస్తే. ప్రభుత్వం గత నెలలో రూ. 37 కోట్లు విడుదల చేసింది. నుడా (%చీఖణూా%) ద్వారా అభివృద్ధి పనుల కోసం రూ. 23 కోట్లు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ. 2.76 కోట్లు, 396 డబుల్ బెడ్ రూముల మరమ్మత్తుల కొరకు రూ. 1.25 కోట్లు,పెండింగ్ పనులు స్పెషల్ ఫండ్ క్రింద ప్రగతి నగర్ స్మశాన వాటిక రూ. 3.8 కోట్లు, సోనీ ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్న బ్రిడ్జి నిర్మాణా%శీ% పూర్తి చేయడానికి రూ. 4.6 కోట్లు. మొత్తం సుమారు 130 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు%ఔ% గత అసెంబ్లీ సెషన్ లో బలంగా గలం వినిపించడం ద్వారానే తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేశారు అని తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించడం కోస%శీ% తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింతగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా కూడా అవినీతి లేకుండా నా నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే ఖర్చు చేస్తాను అని పేర్కొన్నారు . ప్రజలకు సేవ చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగల్లో లక్ష్మి నారాయణ , మాస్టర్ శంకర్ , బీజేపీ జిల్లా సెక్రెటరీ జ్యోతి, జిల్లా మీడియా కన్వీనర్ వీరేందర్, ఆనంద్ రావు , మండల్ ప్రెసిడెంట్ నాగరాజు, ఇప్పకాయల కిషోర్, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ , బురుగుల వినోద్ గారు, బైకన్ మధు మాజీ కార్పొరేటర్, మల్లేష్ గుప్తా, మండల ప్రెసిడెంట్ బాబీ సింగ్, ఆకుల శ్రీనివాస్ , బట్టు రాఘవేంద్ర బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు.అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్ ను ప్రతీ పేజీ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన చేసుకొని పోలింగ్ విధులకు సంబంధించి అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ సమయంలో ఏవైనా అడ్డంకులు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పోలింగ్ రోజున అనుసరించడం చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదం జరగకుండా, సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11 న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట (1.00) , వరకు అనంతరం ఓట్ల లెక్కింపు కూడా జరుగనుందని అన్నారు.పోలింగ్ కు ఒకరోజు ముందు 10 వ తేదీ ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, తమకు కేటాయించిన కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్‌ను తీసుకువెళ్లాలని అన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకున్న అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లు చేసుకోవాలనీ తెలిపారు .పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ తరగతుల్లో డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంఇఓ, శిక్షణ నిర్వాహకులు నర్సింహులు, జ్యోతి, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు , తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ సర్పంచ్ తో పాటు, 5 వార్డు సభ్యులకు సన్మానం

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని నాగిరెడ్డి పేట్ గ్రామ సర్పంచ్ తో పాటు, 5 వార్డు సభ్యులను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకొంటు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మాజీ వార్డ్ సభ్యుడు నట్ట వెంకటరమణ సోమవారం గ్రామ సర్పంచ్ తో పాటు, 5 వార్డు సభ్యులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ మొన్నే వెంకట్, వార్డ్ సభ్యులు,బుర్రి సావిత్రి,బాయమ్మల్ల అంజమ్మ,గుట్ట సాయిలు,రుకుం మణెమ్మ,నట్ట బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.





## జంగంపల్లిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, సర్పంచ్ అభ్యర్థి శోభ నర్సింలు యాదవ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తన భర్త నరసింహులు యాదవ్ చేసిన అభివృద్ధిని, మిగిలిన అభివృద్ధి పనులను తనకు అవకాశం కల్పిస్తే పూర్తి చేస్తానని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె చెప్పారు. గ్రామానికి చెందిన నిరుద్యోగులకు గ్రామ పరిధిలో ఉన్న పలు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని,తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు, గ్రామ ప్రజలు తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ఆమె కోరారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే తనకు అవకాశం కల్పించాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## జంగంపల్లి అభివృద్ధి కోసం మానసను గెలిపించాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సార్గు మానస నరేష్ ను గెలిపించాలని, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముదిరాజ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ చెప్పారు. సోమవారం మండలంలోని జంగంపల్లిలో ముదిరాజ్ సంఘ కార్యాలయంలో సంఘ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఉన్న గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంఘ సభ్యులకు సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మానసను గెలిపించాలని, విద్యావంతురాలైన మానసను గెలిపిస్తే గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సార్గు నరేష్, పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ ప్రతినిధులు, సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పట్టణంలో కోతుల బెడద నివారిస్తా: సర్పంచ్ అభ్యర్థి మైత్రేయి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే మండల కేంద్రంలో కోతుల బెడదను పూర్తిగా నిర్మూలిస్తానని, సర్పంచ్ అభ్యర్థి పెద్దబచ్చగారి మైత్రేయి శ్రీధర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎన్నికల ప్రచారాన్ని మహిళలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ఓటర్లు విద్యావంతులకు పట్టం కట్టాలని, గతంలో ప్రజా ప్రతినిధులుగా అవకాశం ఇస్తే పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని, తాను అమలు సాధ్యం కానీ హామీలు ఇవ్వనని, పట్టణ శివారులో ఉన్న కంపెనీలలో మండల కేంద్రానికి చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అందిస్తానని, పట్టణంలో మౌలిక వసతులను కల్పించి, విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సన్మార్గంలో నడిచే విధంగా కృషి చేస్తానని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని, ఇచ్చిన హామీని ప్రతి ఒక్కటి నెరవేరుస్తానని ఆమె చెప్పారు. ఓటర్లు మద్యం డబ్బులకు బానిసలుగా మారి పట్టణాన్ని అంధకారం చేసుకోవద్దని, తనకు అవకాశం ఇస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని ఆమె చెప్పారు. తనకు ప్రజల నుండి పెద్ద సంఖ్యలో ఆదరణ లభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, ఆయన అనుచరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజంపేట అభివృద్ధి..యువత చేతుల్లోనే!!!

## - సర్పంచ్ అభ్యర్థి అనిల్ పటేల్ సందేశం



**రాజంపేట సూర్య**

స్థానిక సంస్థల ఎన్నికలు రాజంపేటలో రాజకీయ వేడిని గరిష్ట స్థాయికి తీసుకెళ్లాయి. సర్పంచ్ అభ్యర్థులుగా పలువురు రంగంలోకి దిగినా, ప్రజాదరణ యువత మద్దతు పరంగా రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ మెత్తల ముందంజలో ఉన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయనుగ్రామ అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజల రాజకీయ అవగాహనపై విస్తృతంగా మాట్లాడటం గ్రామం లో పెద్ద చర్చగా మారింది."యువత మేల్కొనాలి… గ్రామం ముందుకు సాగాలి" అనిల్ పటేల్ పిలుపు ప్రస్తుత ఎన్నికల్లో గ్రామంలో కీలక పాత్ర పోషించాల్సింది యువతేనని అనిల్ పటేల్ స్పష్టం చేశారు."రాజంపేట అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది. సరికొత్త దిశ, సరైన నాయకత్వం, శ్రద్ధగా పనిచేసే పాలనుఇవన్నీ యువత నిర్ణయంపై ఆధారపడి ఉన్నాయి"అని ఆయన పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి యువతే బలం, యువతే దిశా నిర్దేశకులు, యువతే గ్రామ భవిష్యత్తని స్పష్టం చేశారు.

– గత 10 ఏళ్ల పాలనపై తీవ్ర అసంతృప్తి ఆదివారం మాట్లాడిన ఆయన గత పది సంవత్సరాల పాలనను సూటిగా విమర్శించారు. "గ్రామం ఒక అడుగు ముందుకు వేయాల్సినప్పుడు… ఐదు అడుగులు వెనక్కి వెళ్లింది. అభివృద్ధి పేరుతో చెప్పుకునే అంశం ఒక్కటీ లేదు" అని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**గ్రామంలోని ప్రధాన సమస్యలను ఇలా వివరించారు:**

గ్రంథాలయం లేకపోవడం – చదువుకునే విద్యార్థులకు సౌకర్యం లేదు.

మురికి కాలువలు – పరిశుభ్రత లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు.

మంచినీటి సమస్య – ఏళ్లుగా పరిష్కారం కాలేదు.

వీధి దీపాలు లేని మార్గాలు – రాత్రివేళ ప్రజలు భయంతో బయటికి రావాల్సి వస్తోంది.

పురాతన ఆలయాల నిర్లక్ష్యం – గ్రామ సాంస్కృతిక వారసత్వం పతనమవుతోంది.

కాలువల సమస్యలు – ఇంటింటా నీరు నిల్వై వ్యాధులు వ్యాపించే పరిస్థితి.

"ఇవి మాత్రమే కాదు… ఇంకా చెప్పుకుంటూ వెళ్లితే గ్రామంలో లేని సమస్య అంటూ ఏదో ఒకటి చూపించగలం" అని పటేల్ ఆవేదనతో అన్నారు. "ఒక్కరోజు జల్సాలా లేక ఐదు సంవత్సరాల అభివృద్ధా" ప్రజలకు ప్రశ్న ప్రజలు ఓటు వేయడానికి ముందు ఒకసారి ఆలోచించాలని పటేల్ సూచించారు. "ఒక్కరోజు డబ్బు తీసుకుని జల్సా చేయవచ్చు… కానీ ఐదు సంవత్సరాలు మాత్రం బాధపడాల్సిందే" అని ఆయన హెచ్చరించారు. "ఓటు అంటే ప్రాణం లాంటిది… గ్రామ భవిష్యత్తును అమ్మేసుకోకండి" అని స్పష్టం చేశారు. డబ్బులకు ఓటు అమ్ముకుంటే గ్రామ అభివృద్ధి జీరోపటేల్ స్పష్టమైన హెచ్చరిక రాజంపేట గతంలో అభివృద్ధిలో వెనుకబడిపోయిన కారణం ఏమిటంటేకొంత మంది ఓటర్ల ప్రలోభాలకు లొంగిపోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. "డబ్బులకు ఓటు అమ్ముకుంటే… భవిష్యత్తు కూడా అమ్ముకున్నట్టే. గత పదేళ్లు జీరోలో ఉన్నాం. ఇప్పుడు డబ్బు కోసం ఓటేస్తే… మరో పది సంవత్సరాలు కూడా జీరోలోనే మిగిలిపోతాం." "నాయకుడిని ఎన్నేది ప్రజలు… కానీ ప్రజలే పొరపాట్లు చేస్తే గ్రామం బాధపడేది కూడా ప్రజలే" అని ఆయన స్పష్టం చేశారు.

– అభివృద్ధి ప్రణాళికలను వివరించిన పటేల్ తాను గెలిస్తే గ్రామాన్ని మోడల్ విలేజ్గా మార్చేందుకు పూర్తి స్థాయి ప్రణాళికను ప్రజలకు వివరించారు.

**అనిల్ పటేల్ చెప్పిన ముఖ్య అభివృద్ధి కార్యక్రమాలు:**

ఆధునిక గ్రంథాలయం స్థాపన విద్యార్థులకు చదువు సౌకర్యాలు కల్పించి, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

మురికి కాలువల పునర్నిర్మాణం సంవత్సరాలుగా సమస్యగా ఉన్న కాలువలను పునర్నిర్మించ నున్నట్లు తెలిపారు. ఇంటింటికి శుద్ధి చేసిన మంచినీరు గ్రామంలో శుద్ధి చేసిన నీటి సరఫరా కోసం ప్రత్యేక ప్రాజెక్టు రూపొంది స్తామని హామీ ఇచ్చారు.

**వీధి దీపాల ఏర్పాటు**

గ్రామంలోని అన్ని వీధుల్లో ఆధునిక LED దీపాలు ఏర్పాటు చేసే ప్రణాళిక ఉంది.

**పురాతన ఆలయాల అభివృద్ధి**

సాంప్రదాయ, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇంటింటికే.. పెన్షన్లు ఎవరి హక్కులు వారికి చేరేలా పనిచేస్తామని తెలిపారు. – "అభివృద్ధి కోరితే… సరైన వ్యక్తిని ఎన్నుకోవాలి" పటేల్ సందేశం "గ్రామంలో ఉన్న సమస్యల్ని తొలగించాలంటే… మీకు తెలిసిన, మీతో ఉన్న, గ్రామం కోసం పనిచేసే వ్యక్తినే గెలిపించాలి. నేను అదే ప్రయత్నం చేస్తాను"అని ధైర్యంగా అన్నారు. "ఒక మార్పు రావాలంటే… కొత్త నాయకత్వం రావాలి. పటేల్లో ధైర్యం ఉంది, దృఢ సంకల్పం ఉంది" అని యువత అభిప్రాయ పడుతున్నారు. "ఒక్కసారి అవకాశం ఇవ్వండి… రాజంపేట మారిపోతుంది" ు పటేల్ నమ్మకం

**ఆఖరులో ఆయన ప్రజలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు:**

"నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి. రాజంపేటను ఎలా అభివృద్ధి చేస్తానో మీరు మీ కళ్ళతో చూస్తారు. మీ ఓటు విలువైనది… దాన్ని సరైన వ్యక్తికి ఇవ్వండి."

**- రాజంపేటలో ఎన్నికల పోటీ వేడి!**

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో పటేల్కు వస్తున్న మద్దతు పెరుగుతుండగా, ఇతర అభ్యర్థులు కూడా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారు.ఈసారి ఎన్నికల్లో రాజంపేటలో భారీ మార్పులకు వేదిక అవుతుందా అనిల్ పటేల్ భారీ మెజారిటీతో గెలుస్తారా లేక రాజకీయ సమీకరణాలు ఏదైనా మలుపు తిరుగుతాయా గ్రామ ప్రజల నిర్ణయం ఏదైనా కావచ్చు కానీఈసారి ఎన్నికలు రాజంపేటలో చరిత్ర సృష్టించనున్నాయి..

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులకు బుద్ధి చెప్పాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలను నమ్మించి మోసం చేసినందుకు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం రావాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను చిత్తుగా ఓడించాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. సోమవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నారిగాళ్ల మాణిక్యం, కూర్ల ప్రమోద్, కోటిగాళ్ల దయాకర్, భూంపల్లి స్వామి,నారిగాళ్ల బాబు తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ వంగేటి చిన్న నర్సారెడ్డి, ఇల్లందుల ప్రభాకర్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వారం రోజులలో డ్రంకన్ డ్రైవ్ కేసులు 150 నమోదు

**- జరిమానా 13,32,000/- విధించిన సంబంధిత కోర్టులు**

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్, నిజామాబాద్ ,బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది ఇందులో భాగముగా వారం రోజుల్లో వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 150 కేసుల నమోదు చేయడం జరిగింది. ఈ 150 మందికి కోర్టులో హాజరు పరుచగా వీరికి రూ: 13,32,000/– జరిమానా విధించడం జరిగింది. మిగతా 21 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేయడం జరిగింది.

## అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**-టిపిసిసి జనరల్ సెక్రెటరీ**

**సూర్య- బిక్కనూర్ 03**



ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పాడు. సోమవారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని రామేశ్వర్ పల్లిలో పార్టీ అభ్యర్థి చేపూరి రాణి రాజుకు మద్దతుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డితో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బాపురెడ్డి, వినోద్ గౌడ్, రమేష్ రెడ్డి, చేపూరి రాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన సింధుజను సన్మానించిన జిల్లా అర్చరీ సంఘం అధ్యక్షుడు తిరుమల్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని. దోమకొండ మండలానికి చెందిన. రాష్ట్రస్థాయి అసోసియేషన్ అర్చరీ సీనియర్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి కదిరె సింధుజను సోమవారం కామారెడ్డి జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ గౌడ్ సన్మానించారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్స్ రికర్వు రౌండ్ విభాగంలో సింధుజ ప్రతిభ చూపి మొదటి స్థానం సాధించింది అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అర్చరీ సంఘం అధ్యక్షుడు కామినేని అనిల్ కుమార్ సైతం అభినందించారు. డిసెంబర్ 10 నుంచి 19 వరకు హైదరాబాదులో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం హర్షనీయమన్నారు. రాష్ట్రస్థాయి బంగారు పతకం రావటానికి కృషి చేసిన కోచర్ ప్రతాప్ దాస్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కదిరి మోహన్ రెడ్డి, గంగాధర్, నిజాంబాద్ జిల్లా అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగారాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎలక్షన్స్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎలక్షన్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భ ంలో పి ఆర్ టి యు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మనోహర్ రావు , కార్యదర్శి లక్ష్మిరాజం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.పంచాయతీ ఎన్నికలకు సిబ్బందిని అలట్ చేసే విధానంలో. మొదటి విడత రెండో విడత వారికి మూడో విడత డ్యూటీ వేయకూడదు 80 కిలోమీటర్ల దూరంలో డ్యూటీ చేసేవారికి మరుసటి రోజు లీవ్ ఇవ్వాలి,మూడు విడుదల డ్యూటీ పడ్డ వారికి రెండు విడుదల మాత్రమే ఇది వేయాలి, రెండు మూడు విడతల ట్రైనింగ్ వెళ్లిన వారికి సెలవు ఇవ్వాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.

## శ్రీ శ్రీ రారాజు మల్లన్న జాతర మహోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలోని శ్రీ శ్రీ రారాజు మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఇట్టి ఉత్సవాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు రారాజు మల్లన్నకు గ్రామస్తులంతా నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలను చేశారు గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు రథోత్సవం నైవేద్యాలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఎంతో వైభవంగా జాతర కార్యక్రమాలను పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో వేల్పూరూ మండల ప్రజల తో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు కూడా హాజరయ్యారు.

## రెండవ రోజు ఘనంగా జాతర ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని సంత మల్లన్న స్వామి రెండవ రోజు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా రతాన్ని గుట్ట చుట్టు ఐదు ఐదుసార్లు తిప్పి అనంతరం జంతుబలి కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతరలో చిన్నలు పెద్దలు అందరు కూడా ఎంతో సంబరంగా పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

**- చిరు వ్యాపారులకి నష్టం చేసే రీతీలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి - టిపిసిసి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్. 21**



కామారెడ్డి రైల్వే స్టేషన్ రోడ్డులో గల స్టేషన్ ఆనుకొని ఉన్నటువంటి సుమారు 90 నుండి 100 చిరు వ్యాపారుల షాపులను తొలగించి అమృత్ ప్రాజెక్టులో భాగంగా రైల్వే స్టేషన్ ఆధునీకరించడం కోసం చిరు వ్యాపారులు ఖాళీ చేయాలని శాసనసభ్యులు కాటిపల్లి రమణారెడ్డి అనడం సమంజసం కాదని విలేకరుల సమావేశంలో తెలియజేశారు, చిరు వ్యాపారులను ఆగం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి రైల్వే స్టేషన్ గోడకు ఆనుకొని ఉన్న చిరు వ్యాపారాల దుకాణాలను తొలగించాలని చూస్తే, ఊరుకునేది లేదన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రెండు రోజుల క్రితం కామారెడ్డి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల పరిశీలనకు వెళ్లిన సందర్భంలో రైల్వే స్టేషన్ గోడకు అనుకొని ఉన్న చిరు వ్యాపార దుకాణాలను తొలగించి వారిని పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రాంతంలో, గంజ్ స్కూల్ ప్రాంతంలో నిర్మించనున్న భవనాల్లోకి మారుస్తామని చెప్పారన్నారు. అయితే ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో ఇంకా ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని అలాంటి సందర్భంలో చిరు వ్యాపారులను ఇక్కడ దుకాణాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని సూచించడం సబబు కాదన్నారు. ఇప్పటికే సర్వే నంబర్ 6లో గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న 12 మంది బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించకుండానే వారి రేకుల షెడ్డులను కూల్చివేయడంతో ప్రస్తుతం వారు రోడ్డున పడ్డారన్నారు. ప్రస్తుతం కూడా రైల్వే స్టేషన్ గోడకు ఆనుకొని ఉన్న చిరు వ్యాపారులకు భవనాలను నిర్మించి మడిగెలు చూపించకుండానే ఖాళీ చేయిస్తే వారు కూడా రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయన్నారు. అభివృద్ధిని తాము అడ్డుకోవడం లేదని, దానికి ఎప్పుడూ మేము స్వాగతం పలుకుతామన్నారు. కానీ 45 ఏళ్లుగా వీటినే నమ్ముకొని బతుకుతున్న చిరు వ్యాపారులు రోడ్డున పడకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. రెండు నెలల్లో భవనాలు నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎంత తొందరగా తొందరగాపనులు నిర్వహించినా ఆరు నెలల సంవత్సరకాలం పడుతుందన్నారు. అలాగే 90 మంది దుకాణ సముదాయాలు ప్రత్యక్షంగా గాను పరోక్షంగా గాను 1000 వెయ్యి మంది ఆధారపడి జీవిస్తున్నారు దీనిలో ముఖ్యంగా నిరుపేద కుటుంబానికి చెందిన, చెప్పుల దుకాణం, పువ్వుల, గ్యాస్ స్టవ్, స్వీట్ హౌస్, పుస్తకాల, దుకాణదారులు.

**ఎమ్మెల్యే చూపించిన మ్యాప్ అధికారికం కాదు...**

ఎమ్మెల్యే రమణారెడ్డి కొత్త భవనాలు నిర్మించనున్నట్లు చూపించిన మ్యాప్ అధికారికం కాదని అది కేవలం తాను వ్యక్తిగతంగా తయారు చేసుకున్నది మాత్రమేనన్నారు. దీనివల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుందన్నారు. ఈ మ్యాప్ ను చూపిస్తూ మున్సిపల్ నిధులతో భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం మున్సిపల్ లో నిధుల కొరత ఉందని, సిబ్బంది వేతనాలు చెల్లించడానికే ఇబ్బందిగా ఉందన్నారు. ఈ నిధులతో నిర్మాణాలు చేపట్టాలంటే మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇదంతా ప్రక్రియను పక్కనపెట్టి కేవలం రెండు నెలల్లోనే మున్సిపల్ నిధులతో భవనాలు నిర్మించి అందులోకి చిరు వ్యాపారులను పంపిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్టేషన్ రోడ్డులో వర్షాకాలం వస్తే చిన్నపాటి వర్షానికి మీరంతా రోడ్డుపై ప్రవహిస్తుందని, ఈ నీరు పోవడానికి ఎమ్మెల్యే సొంత నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి పెద్ద మురికి కాలువ నిర్మిస్తే తాము స్వాగతిస్తామన్నారు. రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో ముందంజ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందంజలో ఉందన్నారు. మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికలే అభివృద్ధికి నిదర్శనం అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వంలో పని చేసే వారినే ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో తాజా మాజీ కౌన్సిలర్లు, నిమ్మ విజయకుమార్ రెడ్డి, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, సలీం, గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్, సేవాదళ్ అధ్యక్షులు మహేష్, రంగా రమేష్, గౌరు నవీన్, ఆబిద్, బల్ల శ్రీనివాస్, మున్ను, అహ్మద్, శశి, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు

**సూర్య,బీర్కూర్**



వినూత్న రీతిలో పిల్లలకు అవగాహన కల్పించడానికి ముందుంటాడు బీర్కూర్ జిల్లా పరిషత్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు విద్యాసాగర్. వివరాల్లోకి వెళితే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్తమ ప్రతిభావంతులైన, విద్యావంతులైన వారిని ఎన్నికలలో ఎన్నుకోవాలని వారి తల్లిదండ్రులకు విద్యార్థుల ద్వారా సందేశాన్ని ఆట, పాటల రూపంలో చక్కగా వివరించారు. గ్రామాలు, దేశము బాగుపడాలంటే ఒక్క విద్యార్థులతోనే సాధ్యమని భావి భారత పౌరులుగా ఎదగడానికి, మన దేశాన్ని అభివృద్ధి పరుచుకోవడానికి మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ పాటలు, నృత్యాల రూపంలో పిల్లలకు తెలియజేస్తున్నాడు. పాఠశాలలో ఏ కార్యక్రమం జరిగిన తెలుగు ఉపాధ్యాయిడు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తాడని తోటి ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు

**కొత్త ఆలోచనలతో విద్యార్థులకు బోధన**

గురువు కేవలం పాఠాలు మాత్రమే చెప్పకుండా విద్యార్థులతో ఆట,పాటల తోనూ బోధించే నైపుణ్యాన్ని పెంచేందుకు విద్యార్థులకు కృషి చేస్తాడు. ఆయన బోధించే పద్ధతిని విద్యార్థులు ఆసక్తితో వినడమే కాకుండా అతని అడుగుజాడలో నడవాలని విద్యార్థులు కోరుకుంటుండడమే ఇందుకు నిదర్శనం. పుస్తకం ద్వారానే కాకుండా విద్యార్థులకు వినూత్న రీతిలో బోధించి ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం చేసుకునే విధానంలో బోధించడం ఆయన ప్రత్యేకత అని మిగతా ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. ఇటువంటి ఉపాధ్యాయుడు పాఠశాలలో ఉంటే పాఠశాల ఎంతో అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

## ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన

**- ఎన్నికల నియమావళి పాటించకుంటే చర్యలు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి పై, ఎన్నికల ఖర్చుల గూర్చి ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ అధికారి సారిక అవగాహన కల్పించారు. సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అభ్యర్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు.ఎన్నికల నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్దేశించిన నియమాలను పాటిస్తూ సర్పంచ్ అభ్యర్థులు రోజువారీ ఖర్చులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల నిబంధన ప్రకారమే అభ్యర్థులు ఖర్చు చేయాలని ఆమె సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నియామ వాళ్ళని పాటించకపోతే అధికారులు చర్యలు చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఇన్చార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, పాల్గొన్నారు.

## చీకటి పడితే ఇక అంతే....సంగతులు.?

**-ఇక స్టార్ట్ కోడి కూయకముందుకే డోర్ కొట్టుడు,**

**-చీకటి పడక ముందే ఎదురుచూపు**

**సూర్య కామారెడ్డి టౌన్**




గ్రామపంచాయతీ ఎలక్షన్లో అభ్యర్థుల పరిస్థితి ఎలా ఉందంటే.... తొందరగా వొడవని రా బాబు అని , ఇంకొంతమందికి రెండు రోజులు ఉంటే బాగుండు రా బాబు, అని ఒకరికి తొందరగా పెట్టి క్లోజ్ చేయండి రా బాబు అని, ఇంకా రెండు రోజులు ఉంటే బాగుండు మరికొందరికి... ఇలా పల్లెల్లో పరిస్థితులు నెలకొన్నాయి దీనితో ఉన్నవారు లేనివారు మధ్య డబ్బులు ఖర్చు పెట్టే విధానంలో ఓటర్లను ఆకట్టుకునే క్రమంలో రోజువారి ఖర్చులను తలకు మించిన భారంగా భావిస్తూ కొందరు తలలు పట్టుకోవడం జరుగుతుంది.రాత్రి అయ్యిందంటే మందుబాబులకు మందు కొదవ లేకుండా దావతులు గ్రూపులు సంఘాలలో గల్లీలలో కాలనీలో... కొన్ని సిండికేట్లలో దావతులే దావతులు నడుస్తున్నాయి ఎవరు ఆపగలరు... మందు పంపిణీ !డబ్బు పంపిణీ!!.. ఏది ఏమైనా ఓటర్లు మందులకు డబ్బుకు లొంగకుండా మంచి నాయకున్ని ఎన్నుకొని గ్రామ అభివృద్ధిలో భాగం కావాలని మేధావుల ఆలోచన.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగుల కోసం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. కాగా సోమవారం వరకు మండలంలో 108 మందికి గాను 44 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు.

## జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య వేల్పూర్**



రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన అంక్సాపూర్ శ్రీ సంత మల్లన్న జాతర ఉత్సవాలకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులు ఆయనకు ఆశీర్వచనాలు ఇచ్చారు. వారికి గ్రామాభివృద్ధి కమిటీ వారు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంత మల్లన్న అభివృద్ధిలో ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడంలో పెద్ద చేయి అని కొనియాడారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దేగాం రాములు, మాజీ సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్ రెడ్డి, మిట్టపల్లి మహిపాల్, సుంకేట మల్లారెడ్డి, బుట్టి మధు, సొక్కం సంతోష్, నేరెళ్ల రాజేశ్వర్, ఈదుల్లా రాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**సూర్య రెంజల్**



రెండు రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట, నీలా, కందకుర్తి, రెంజల్ తో పాటు ఇతర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేపట్టారు. జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను మరియు వసతులను పరిశీలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబ స్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఎస్సై హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్‌కు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మద్దతు

**సూర్య కామారెడ్డి టౌన్**



రామారెడ్డి సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్ కు మద్దతుగా రాష్ట్ర మున్నూరు కాపు మాజీ అధ్యక్షులు గంప చంద్రమోహన్ మరియు వారి సహచరులు అదేవిధంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల శ్రీనివాసరావు పటేల్ పెట్టిగాడి అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు తోట భూమయ్య మండల అధ్యక్షులు కడెం శ్రీకాంత్ మరియు సదర సంఘం అధ్యక్షులు గాండ్ల సాయిలు కార్యదర్శి కుశనుల రమేష్ మరియు 14 వార్డుల సభ్యులు ఇతర సంఘాల బాధ్యులు యువకులు పెద్ద మొత్తంలో పాల్గొని ర్యాలీ తీయడం జరిగింది ప్రవీణ్ కు మద్దతుగా అందంగా ఏకాభిప్రాయం తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నాం.

# దోమకొండ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు.

ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత ఎన్నికల సిబ్బందితో మాట్లాడి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా కొనసాగుతున్న విధానం పై వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఎన్నికల నిబంధనలకు





అనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ స్వీకరణ పై వివరాలు కామారెడ్డి జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు- 2025 సందర్భంలో అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగం కల్పించే కార్యక్రమం పారదర్శకంగా, సక్రమంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మూడు దశల్లో జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా పోస్టల్ బ్యాలెట్ ఫార్మ్‌ల పంపిణీ , స్వీకరణ వివరాలు మండలాల వారీ వివరాలు

1) మొదటి దశ - మొత్తం 10 మండలాలు పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లు (ఫార్మ్-14) పంపిణీ చేసినవి - 1714ఎన్నికల సిబ్బంది నుండి అందిన పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లు107 భిక్నూర్ 108 బిబిపేట్159 దోమకొండ109 కామారెడ్డి398 మాచారెడ్డి183 పాల్వంచ130 రాజంపేట181 రామారెడ్డి 31సదాశివనగర్ - 270 తాడ్వాయి145రెండో దశ మొత్తం 7 మండలాలు ఫార్మ్-14 పంపిణీ.322 గాంధారి 82లింగంపేట53 మొహమ్మద్ నగర్40 నాగిరెడ్డిపేట40 నిజాంసాగర్44 పిట్లం 48 యల్లారెడ్డి15 మూడో దశ - మొత్తం 8 మండలాలు ఫార్మ్-14 పంపిణీ 325బాన్స్వాడ 123 బిచ్కుంద25 బిర్కూర్41 డొంగ్లీ61,జుక్కల్ 11 మద్నూర్21 నస్రుల్లాబాద్ 13 పెద్దకొడపగల్ 30 గ్రాండ్ టోటల్ పంపిణీ చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫార్మ్‌లు2361 మొత్తం స్వీకరించిన పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లు: 152 జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టామని, ప్రతి దశలో ఎన్నికల సిబ్బంది సకాలంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

## - ఆర్డీవో పార్థసింహారెడ్డి

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఎల్లారెడ్డి డివిజన్ లో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి తెలిపారు. ఆయన సోమవారం నాగిరెడ్డిపేట్ ఎంపీడీవో కార్యాలయంల ఎన్నికల నిర్వహణ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశమై సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ అధికారులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , పోలింగ్ రోజు సరైన సమయానికి ఎన్నికల పోలింగ్ ప్రారంభం అయ్యేలా ఎన్నికల సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా, ఎన్నికలు ప్రశాంతంగా



జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎల్లారెడ్డి డివిజన్ లో 41 మంది సర్పంచ్ లు ఏకగ్రీవం. ఎల్లారెడ్డి డివిజన్ లోని ఎల్లారెడ్డి ,గాంధారి, లింగంపేట నాగిరెడ్డిపేట మండలాల్లో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉండగా డివిజన్ పరిధిలో 144 సర్పంచ్ స్థానాలకు 41 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమైనట్టు,11,085 వార్డు స్థానాలకు గాను 692 వార్డు సభ్యులు ఏకగ్రీవమైనట్టు ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. ఆయన తహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గాంధారి మండలంలో 16 సర్పంచ్ స్థానాలు, 257 వార్డు స్థానాలు, లింగం పేట మండలంలో 14 సర్పంచ్ స్థానాలు,194 వార్డు స్థానాలు, నాగిరెడ్డిపేట మండలంలో 6 సర్పంచ్ స్థానాలు, 103 వార్డు స్థానాలు, ఎల్లారెడ్డి మండలంలో ఐదు సర్పంచ్ స్థానాలు, 138 వార్డు స్థానాలు ఏకగ్రీవమైనట్టు ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి డివిజన్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగిన అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు ,ఇన్చార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో అబ్జర్వర్లకు ప్రత్యేక శిక్షణ తో పాటు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల ప్రత్యేక అధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని జరుగుతున్న గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి హాజరై సూచనలు అందించారు. అబ్జర్వర్ల బాధ్యతలు, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుసరించాల్సిన నిబంధనలపై వివరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు.

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, గ్రామ పంచాయితీ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరగడానికి మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రతి కార్యకలాపాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించి, ఎలాంటి లోపాలు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు




నివేదించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధానాలు, పోలింగ్ ప్రక్రియ, ఎలక్టోరల్ రూల్స్, మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్ పాటించడం వంటి అంశాలపై వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అబ్జర్వర్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ విభాగాల నుంచి ఎంపికైన మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిపిఓ మురళీ, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, , తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులకు బుద్ధి చెప్పాలి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలను నమ్మించి మోసం చేసినందుకు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం రావాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను చిత్తుగా ఓడించాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. సోమవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నారిగాళ్ల మాణిక్యం, కూర్ల ప్రమోద్, కోటిగాళ్ల దయాకర్, భూంపల్లి స్వామి,నారిగాళ్ల బాబు తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ట్యాబ్ ఎంట్రీ ని త్వరగా పూర్తి చేయాలి

## - ఎల్లారెడ్డి సొసైటీని సందర్శించిన వ్యవసాయ బ్యాంకు అధికారి శ్రీనివాస్

**సూర్య ఎల్లారెడ్డి**



సోమవారం ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేషం సీఈవో విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి సోమవారం: ఎల్లారెడ్డి క్లస్టర్ అధికారి జి . శ్రీనివాస్ సందర్శించి, సొసైటీ సీఈఓ విశ్వనాథం సిబ్బందితో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ట్యాబ్ ఎంట్రీని త్వరగా పూర్తిచేయాలని సూచించారు, ట్యాబ్ ఎంట్రీ తో పాటు ఎప్పటికప్పుడు ట్రాక్ షీట్స్ లను తెప్పించుకుని 100% శాతము పూర్తి చేయాల్సిందిగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఎం. విశ్వనాథం , ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు రైతులు, సొసైటీ సిబ్బంది మల్లేష్, బంకంటి సత్యం, దాస్, తో పటు తదితరులు పాల్గొన్నారు.



# ఆశతో కాదు ఆశయంతో వస్తున్న సర్పంచ్ గా ఆశీర్వదించండి

## -లింగంపేట్ సర్పంచ్ అభ్యర్థి కౌడ రవీందర్

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆశతో కాదు ఆశయంతో వస్తున్నానని లింగంపేట్ సర్పంచ్ అభ్యర్థి కౌడ రవీందర్ లింగంపేట్ ప్రజలను కోరారు. అయన సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలో గల్లీ గల్లీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లతో మాట్లాడారు నాకు లింగంపేట్ సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు. మీ చల్లని దీవెనలతో నన్ను సర్పంచ్ గా గెలిపించేవిధంగా ఆశీర్వదించాలని వారిని వేడుకున్నారు. ఈ నెల 14 న జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను సర్పంచ్ గా గెలిపించాలన్నారు. లింగంపేట్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ఆశయం,లక్ష్యమని అన్నారు. వీరి వెంట గ్రామస్థులు,మహిళలు,వివిధ కుల సంఘాల సభ్యులు, యువకులు,వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

**సూర్య బీబీపేట్**

బిబిపేట మండలంలోని జనగామ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రేగుల సంతోష్ తరపున ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి దాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు నెలవారీగా ఇస్తానని చెప్పి ఇప్పటికీ ఒక్క మహిళకు,ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు పెన్షన్ రెట్టింపు చేస్తానని చెప్పి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ పెన్షన్ రెట్టింపు చేయలేదన్నారు. ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే అధికార పార్టీకి కళ్ళు తెరిచి వారు ఇచ్చిన హామీలను అమలు చేస్తారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం బీబీపేట నాలుగో వార్డ్ లో ఏకగ్రీవం అయినా కుర్ల దేవరాజును అభినందించారు. అనంతరం పార్టీలోకి ఒకరుని ఆహ్వానించారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు దేవునిపల్లి శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు



# నువ్వా....?....నేనా..?

## - గర్గుల్లో "త్రిముఖ" పోటీ.! - హోరాహోరిన ముగ్గురి అభ్యర్థుల ప్రచారం.!!

**సూర్య కామారెడ్డి టౌన్.**

కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది ముగ్గురికి ముగ్గురు హోరాహోరిన ప్రచార ముమ్మరం చేసి ఎవరు గెలుస్తారో ఎవరు నిలుస్తారో అసలు ఓటర్లకు కూడా అంచనా వేయలేని పరిస్థితుల్లో గ్రామంలో రాజకీయ ప్రచారం జోరు సాగుతున్నది, ఈ క్రమంలో మూడు పార్టీల నుండి ఒకరికి ఒకరు గట్టి పోటీలు ప్రచారంలో రువ్వడి చూపిస్తున్నారు. ఒకపక్క తాజా మాజీ సర్పంచి భార్య దివ్య మరో పక్క బీజేపీ అభ్యర్థి సుప్రియ, మరోపక్క జగదీష్ అమ్మ శోభ... ఒకరికొకరు ఏమాత్రం తీసుకోకుండా ఏ ఒక్కరూ గెలిచిన కొద్ది తేడాతో గెలిచే అవకాశం ఉన్నట్టు, ఎవరు గెలుస్తారని ముందే ఎవరు చెప్పలేని పరిస్థితుల్లో గర్గులు గ్రామంలో వాతావరణం నెలకొంది.










# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు చర్యలు

## - శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు 1384 మంది సిబ్బందితో బందోబస్తు...

## - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి.

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి విడత బోధన్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇట్టి సబ్ డివిజన్ పరిధిలో 11 మండలాలలో 1084 గ్రామపంచాయతీలు 1642 వార్డులలో 268 పోలింగ్ కేంద్రాలలో 2,61,210 మంది ఓటర్లు గలరు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది ఇందుకుగాను సబ్ డివిజన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో మూడు చెక్ పోస్ట్



లను ( సాలూర , కండ్ గావ్, పోతంగల్ ) ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. లిక్కర్ మొత్తం 361.46 లీటర్లు సీజ్ చేయడం జరిగింది, వాటి విలువ దాదాపు 2,56,985/- గలదు. బోధన్ డివిజన్ పరిధిలో బైండోవర్ లు మొత్తము 183 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. బోధన్ డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై మూడు కేసుల నమోదు చేయడం జరిగింది . ఎడపల్లి , బోధన్ రూరల్ , కోటగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది. సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 10 గన్ లైసెన్లు కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా ఆరుగురు డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా నాలుగు గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవి గలవు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1384 మందిని సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - గంభీరావుపేటలో "కవాతు" నిర్వహించిన పోలీసులు

## - అవగాహన కల్పించిన సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి

**సూర్య గంభీరావుపేట**

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంట ప్రలోభాలకు గురికావద్దని, ఎన్నికల నియమావళిని పాటిం చాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి ప్రజలను కోరారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ పీజీ విద్యాలయం నుండి తెలంగాణ స్థూపం వరకు పోలీసులు సోమవారం 'కవాతు' నిర్వహించారు. కూడళ్లలో ప్రజలను సమీకరించి ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు





ప్రతి ఒక్కరూ పాటించా న్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ఎన్నికలకు బందోబస్తుకు వచ్చిన పోలిసులకు గ్రామాల ప్రజలు సహకరిం చాలన్నారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఎన్నికల తర్వాత ప్రజలందరూ కలిసి, మెలిసి ఉండాలని కోరారు. ఎన్నికల నిబంధనలు పాటించక, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్, గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్, ముస్తాబాద్ ఎస్సై గణేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండోతో ఆత్మస్థైరం పెంపొందించుకోవచ్చు

## - రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు

## - కనగర్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం వినోద్ కుమార్

**సూర్య కోనరావుపేట**



తైక్వాండోతో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పాటు క్రమశిక్షణ పెంపొందించు కోవచ్చని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వేములవాడ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వీర కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో మండలంలోని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య,పల్లవి, వైష్ణవి, రుచిత,వర్ష,నిత్య,రేష్మ,వైష్ణవి, నక్షత్ర,రచన విద్యార్థులు కుమిటి విభాగంలో 10 బంగారు పతకాలు సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. బాలికలు తైక్వాండో నేర్చుకోవడంతో మానసిక దృఢత్వంతో పాటు తెగింపు వస్తుందన్నారు.అనంతరం విద్యార్థులను శాలువాతోని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ ఎం.శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఏ. కనకయ్య, శ్రీనివాస్ విద్యార్థులు ఉన్నారు.

# కరాటే పోటీల్లో స్కైస్కూల్ విద్యార్థి ప్రతిభ

## - బంగారు పతకం కైవసం

**సూర్య, వేములవాడ**




జగిత్యాల జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమిటీ (ఫైటింగ్) సీనియర్ విభాగంలో స్కై స్కూల్ విద్యార్థి వావిలాల అఖిల్ ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా స్కైస్కూల్ కరస్పాండెంట్ ఆసరి మహేష్ అఖిల్ ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రాంగణంలో అఖిల్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో మరింత రాణించి, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జమున, ఉపాధ్యాయులు అర్చన, సూపర్వైజర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయ అభివృద్ధిపై అధికారుల సమీక్ష

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయం రాజగోపురాల మార్కింగ్ పనులను సోమవారం నిర్వహించారు. ఈ పనుల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి ప్రత్యేక బృందం వేములవాడకు చేరుకుంది.శ్రీ బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజగోపుర నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్, నిర్మాణ పద్ధతులు, విస్తీర్ణం, శిల్పకళా ప్రమాణాల పరిశీలన వంటి అంశాలను అధికారులు సమీక్షించారు.ఈ కార్యక్రమంలో స్థపతి వల్లి నాయగం,ఈఈఎస్ఈ దుర్గా ప్రసాద్, ఆలయ ఈవో ఎల్ రమాదేవి, ఈఈ రాజేష్,డీఈ రఘునందన్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# అనంతపల్లి లో అక్రమ మద్యం పట్టివేత..

# కేసు నమోదు చేసిన ఎస్ఐ..

**సూర్య బోయినపల్లి..**



మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన పర్శ వేణుకుమార్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచుతున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు, బోయినపల్లి ఎస్ఐ రమకాంత్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. తనిఖీలో రూ. 4,400/- విలువ గల అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మద్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, అక్రమ మద్యం నిల్వ చేసిన వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రమకాంత్ తెలిపారు.